బీమాను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-ఉలవపాడు: మామిడి తోటల్లో అకాల నష్టాలకు ప్రభుత్వం ఇస్తున్న బీమా సౌకర్యాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారి పేర్కొన్నారు. ప్రభుత్వ వాతావరణ నష్టానికి బీమాను మామిడి తోటలకు ఇచ్చేందుకు నిర్ణయించిందన్నారు. ఉలవపాడు, కందుకూరు, గుడ్లూరు పీవీ పాలెం మండలాల్లో సుమారు 9500 ఎకరాలకు పైన మామిడి తోటలు సాగవుతున్నట్లు తెలిపారు. మామిడి రైతులు నష్టపోకుండా బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. అకాల వర్షాలతో ఈదురుగాలులు బలంగా వీచి చెట్లకు నష్టం వాటి ఉంటే రైతు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో (సౌకర్యాన్ని కల్పిస్తుందని తెలిపారు. రైతుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎకరానికి రైతుకు 2500 రూపాయలు చెల్లిస్తే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అంతే మొత్తాన్ని వారి వాటాగా చెల్లిస్తారని తెలిపారు.

నేడు సాగునీటి సంఘాల ఎన్నికలు..!

నేడు సాగునీటి సంఘాల ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈనెల 11న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. గత ప్రభుత్వంలో అనేక కారణాలతో సాగునీటి సంఘాలు ఎన్నికలు నిర్వహించలేదు. రైతుల సాగునీటి నిర్వాహణకు సంబందించి అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చింది. కూటమి ప్రభుత్వ వచ్చాక ఎట్టకేలకు నేడు ఎన్నికలు నిర్వహించనున్నారు. శుక్రవారం మర్రిపాడుతోపాటు పలు మండలాల్లో నీటి పన్నులు చెల్లించడానికి తిరిగారు. నేడు ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని. ఎన్నికల నోడల్ అధికారి ఇరిగేషన్ ఎస్ఇ దేశ్‌నాయక్ తెలిపారు.

- అధికారపార్టీదే పైచేయి
- విఆర్‌ఒ వద్ద రైతుల పడిగాపులు
- ఎన్నికలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

క్షేత్ర స్థాయిలో పంటకాలువలు, చెరువులు, నీటి సరఫరా పర్యవేక్షణ, ఆయకట్టు సమస్యల పరిష్కారం కోసం సాగునీటి సంఘాలు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించింది. గ్రామ, మండల స్థాయిలో వ్యవసాయం రంగానికి చెందిన సమస్యలను సంఘాల పర్యవేక్షణలో పరిష్కరించేవారు. సాగునీటి సమస్యలను అధికారులు, ప్రభుత్వాల దృష్టికి సంఘ నేతలు తీసుకెళ్లేవారు. కాలువల్లో పూడిక తీతలు, గుర్రపుడెక్క తొలగించడం, ప్రజలకు సాగునీరు అందివ్వడానికి అధికారులతో కలిసి సంఘాలు పర్యవేక్షణంలో జరగాల్సి ఉంది. జిల్లాలో సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టులకు సంబందించి సాగునీటి సంఘాలు ఏర్పాటు కావాల్సి ఉంది. మూడింటికి సంబందించి ఆరు ప్రాజెక్టు కమిటీలు, 13 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 490 వాటర్ యూజర్స్ అసోసియేషన్‌లు, 3698 టెడిటోరియల్ కాన్సిట్యూయన్సి(టిసి) సంఘాలకు, ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఏకగ్రీవాలు, చేతులెత్తే పద్ధతి, స్లిప్పుల ద్వార రహస్య ఓటింగ్ ఇలా మూడు పద్ధతుల్లో ఎన్నికలు జరగనున్నాయి. జిల్లా వ్యాపితంగా మూడు లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నిర్వహణకు అధికారులకు శిక్షణ పూర్తి చేశారు. నేడు జరిగే ఎన్నికలను పక్కాగా నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన తొలి ఎన్నికలు కావడంతో అధి కార టిడిపి మొత్తం స్థానాలను తమ ఖాతాల్లో వేసుకోడానికి పక్కా వ్యూహంతో వెళుతోంది. పోలీసులు బందోబస్తు ఏర్పాట్లుచేశారు. ప్రభుత్వం జిల్లాలోని అన్ని వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికల్లో అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులను దక్కించుకోడానికి అధికార టిడిపి నేతలు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే రైతుల నాయకులతో ఆయా నియోకవర్గాల ఎంఎల్‌ఎలు చర్చించి, ఎవరిని అభ్యర్థిగా పెట్టాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సాగునీటి సంఘాల ఎన్నికల్లో అధికారపార్టీ పూర్తి ఆదిపత్యం ప్రదర్శించేలా కనిపిస్తోంది. అధికారపార్టీకి అనుకూలంగా ఉంటే తమకు ప్రయోజనం కలుగుతుందని భావించిన నేతలు ఆపార్టీ వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలిసింది. జిల్లాలోని ఇరిగేషన్ శాఖ పరిధిలో సోమశిల ప్రాజెక్టు.. తెలుగు గంగ ప్రాజెక్టులకు సంబంధించిన 6 ప్రాజెక్టు కమిటీలకు.. 13 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. . వీటితోపాటు 490 వాటర్ యూజర్స్ అసోసియేషన్లకు.. 3698 టెడిటోరియల్ కాన్సి ట్యూయన్సి (టిసి)లకు ఎన్నికల జరగాల్సి ఉంది. . 14న టెడిటోరియల్ కాన్సిట్యూయన్సి (టీసీ) సభ్యులు ఎన్నికతో పాటు వాటర్ యూజర్స్ అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు ఎన్నిక జరుగుతుంది. ఎన్నికల నిర్వహణకు 9114 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు.

పెండింగ్‌లోని ఫీజు బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు:పెండింగ్‌లోని ఎస్‌సి, ఎస్‌టి, బీసీ, మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిప్ రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం కలెక్టర్ ఆఫీస్ ముందు పిడి ఎస్‌యు ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం. సునీల్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి విద్యా రంగ సమస్యలు పట్టించుకోవడం లేదు విద్యాశాఖ మంత్రి లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమల చేయాలని డిమాండ్ చేశారు. ఓటమి ప్రభుత్వ అధికారంలోకి వస్తే విద్యారంగ సమస్యలు మొత్తం పరిష్కరిస్తామని పాదయాత్ర లోకేష్ హామీ ఇచ్చారని, ఇప్పుడు కనీసం విద్యారణ్య సమస్యలు ఏమి పట్టించుకోవడం లేదన్నారు. బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. .కార్యక్రమంలో సిటీ అధ్యక్షులు కె. ఆశిర్. జిల్లా కమిటీ సభ్యులు. షేక్ అన్వర్ మస్తాన్, నవీన్, హర్ష, వై పూజిత్, చరణ, దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

అనాథ వ్యక్తికి ఆధార్ కార్డు అందజేత

ప్రజాశక్తి-గుడ్లూరు: ఏ ఆధారమూ లేని అనాథ యువకుడు శ్రీనివాసరావు ఆలియాస్ రాము అనే వ్యక్తిని సిపిఎం నాయకులు గుర్తించి ఆధార్ కార్డు ఇప్పించింది. దీనికోసం రెండు సంవత్సరాలుగా పోరాటం చేసి చివరికి గుడ్లూరు ఎంపీడీఓ వై వెంకటేశ్వరరావు అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆధార్ కార్డు ఇప్పించడం జరిగింది. రాము అనే మూగ వ్యక్తి విజయవాడ రైల్వే స్టేషన్లో బాలుడుగా ఉన్న సమయంలో గుడ్లూరు కు చెందిన కొందరు బాతులు వ్యాపారులు చేరదీశారు. బాతుల దగ్గర పని చేయించుకుంటూ ఉన్న విషయాన్ని గుర్తించిన సిపిఎం నాయకులు ఆధార్ కార్డు ఇప్పించేందుకు కృషి చేసి విజయం సాధించారు.కార్యక్రమంలో సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య, దామా కృష్ణయ్య, పొట్లూరు రామచంద్రయ్య, జి మల్లికార్జున, పాలకుర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు

కార్డు అందజేస్తున్న దృశ్యం

నిర్వాసిత రైతు ఆత్మహత్య

పరిహారం అందడంలో ఆలస్యం
రూ.25లక్షలు పరిహారం ఇవ్వాలని సిపిఎం డిమాండ్

భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్: నక్కల వినోద్ (40) అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈసంఘటన నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం, చేవూరు గ్రామంలో శుక్రవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. నక్కల వినోద్‌కు4ఎకరాల 89సెంట్లు భూమి ఉంది. ఈభూమి మొత్తం భూసేకరణలో ఇస్తామని ప్రభుత్వం చెప్పింది.ప్రభుత్వం రెండు ఎకరాల 60సెంట్లకు మాత్రమే పరిహారం అందింది. మిగతా రెండు ఎకరాలు 23సెంట్లకు పరిహారం అందలేదు.దీంతో కావలిలోని భూసేకరణ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగాడు.అధికారులు పట్టించుకోలేదు. మీరు నష్టపరిహారం ఇస్తేనే నా అప్పులు తీర్చుకోగలనని అధికారులను వేడుకున్నాడు. అయినా కూడా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి ఆ రైతు గోడు పెడచెవిన పెట్టింది. ఈ నంబరు కోర్టులో పెండింగ్లో ఉందని చెప్పారు. కోర్టు పెండింగ్ అయితేనే ఇస్తామని అధికారులు తెగేసి చెప్పారు. ఇక చేసేదేమీ లేక వారం రోజులు ముందే, పద్మావతి మేడం చర్యల కారణంగా నేను ఆత్మహత్య చేసుకుంటున్నానని అందరికీ మెసేజ్‌లు పెట్టాడు. కానీ ప్రభుత్వం, అధికారులు స్పందించలేదు. ఇక చేసేదేమీ లేక వినోద్ అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. వినోద్ ఆత్మహత్య ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని సిపిఎం పేర్కొంది. ముందుగా ప్రభుత్వం గనుక చర్యలు తీసుకొని ఉంటే, ఈరోజు వినోద్ మృతిచెందే వాడు కాదని సిపిఎం పేర్కొంది. కోర్టులో ఒక రైతు కేసు వేస్తే ఆ రైతు వరకే పెండింగ్లో పెట్టాలి. ఆ సర్వే నంబర్ మొత్తం పెండింగ్లో పెట్టడం ఎంతవరకు న్యాయమని సిపిఎం ప్రశ్నిస్తుంది. చేవూరులో 224 ఎకరాలు భూమి పరిష్కారం కాక రైతులు నానా అవస్థలు పడుతున్నారని వెంటనే ఇవ్వాలని సిపిఎం కోరుతుంది.

మృతుని కుటుంబానికి రూ.25లక్షలు నష్టపరిహారం చెల్లించాలి:సిపిఎం

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి, 25లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, వినోద్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, వారిద్దరి బిడ్డలకు, ఉద్యోగాలు వచ్చేంతవరకు ఉచితంగా విద్య అందించాలని, ఆత్మహత్యకు కారణమైన, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, రైతులు భూసేకరణలో ఇబ్బంది పడకుండా, 224 ఎకరాలు పెండింగ్‌ను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, చేవూరు సిపిఎం కార్యదర్శి, ఇరువురి బ్రహ్మయ్య, సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు, గుడ్లూరు శాఖ కార్యదర్శి, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, చేవూరి రాజగోపాల్ పాల్గొన్నారు. సిపిఎం నాయకులు మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

విద్యాభివృద్ధికి అదాని ఫౌండేషన్ కృషి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పిల్లలలో విద్యను ప్రోత్సహించడానికి ఆదాని ఫౌండేషన్ కట్టుబడి ఉందని అదాని కృష్ణపట్నం పోర్టు సిఇఒ జగ దీశ్ పటేల్ పేర్కొన్నారు. అదాని జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదాని విద్యా మందిర్‌లోని కళాశాల విద్యార్థులకు తరగతి గదులు, ప్రయోగశాల, ఇతర సంబంధిత సౌకర్యాలతో పాటు మౌలిక సదుపాయాలతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆర్ అండ్‌ఆర్ కాలనీలో నూతన భవనానికి భూమి పూజ చేసినట్లు అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సీఈఓ జగదీష్ పటేల్ చెప్పారు. నిర్ణీత గడువులోగా భవనాన్ని నిర్మించి అత్యాధునిక భవనంగా తీర్చిదిద నున్నామన్నారు. జూనియర్ కళాశా ల ద్వారా విద్యార్థులకు విద్యను అందించడం ఆదాని చైర్ పర్సన్ డాక్ట ర్ ప్రీతి ఆశయం అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రావు, రాజేష్ రంజన్, వేణు గోపాల్, గణేష్ శర్మ, మృత్యుంజయ్ రామ్, జయలాల్, రమేష్ బాబు వేల, కౌశల్ విజయ్ రాథోడ్, వెంకటేష్ భాస్కర్, తోపాటు గ్రామస్తులు శ్రీనివాస్, శివ, ఏడుకొండలు, వై. చిన్న రమణయ్య, ఆర్ అండ్ ఆర్ కాలనీల సంఘం నాయకులు, అదానీ విద్యా మందిర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు. పాల్గొన్నారు.త

భూమి పూజ చేస్తున్న సిఇఒ జగదీష్ పటేల్

16నుంచి స్పాట్ వాల్యుయేషన్

ప్రజాశక్తి-కందుకూరు:కందుకూరు టిఆర్ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 16నుంచి ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఒంగోలు వారిచే నిర్వహించబడిన 3వ సెమిస్టర్ రెగ్యులర్ డిగ్రీ పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ నిర్వహించబడును. స్పాట్ వాల్యుయేషన్ క్యాంవునకు హాజరగు వారు తప్పని సరిగా యూనివర్సిటీ వారిచే జారీ చేయబడిన గుర్తింపు కార్డ్‌లో ఫొటో అతికించి సంబంధిత కళాశాల ప్రిన్సిపల్ వారిచే సంతకం చేయించుకొని హాజరుకావలెనని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

కొనసాగుతున్న మరమ్మతు పనులు

ప్రజాశక్తి - లింగసముద్రం:రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ గేటు మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయి. శుక్రవారం కూడా విశాఖపట్నం నుంచి వచ్చిన స్కూబా డైవర్స్ ఇంజినీరింగ్ బృందం,నరసరావుపేట నుండి వచ్చిన మెకానిక్ బాషా టీం,ప్రాజెక్టు సిబ్బంది మరోసారి తూము గేటును తెరిచేందుకు ప్రయత్నం చేశారు.రెండు అంగుళాలు పైకి లేచిన కుడికాలువ తూము గేటు ఆ సమయంలోనే రోప్ తెగిపోయింది.దీంతో అధికారులు మరోసారి గేటును లేపేందుకు పలు ప్రయత్నాలు చేసినప్పటికీ గేటు తెరుచుకోలేదు. గేటును తెరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్న నిపుణుల బృందాన్ని, అధికారులను ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు,కాకర్ల సురేష్ అభినందించారు.ప్రాజెక్టు వద్ద ఇరువురు ఎమ్మెల్యేలు జరుగుతున్న మిగతా మరమ్మతు పనులు పరిశీలించారు.ప్రాజెక్టు వద్దకు వచ్చిన రైతులతో మాట్లాడుతూ ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు ఈ సీజన్లో పంటకు పుష్కలంగా నీరు అందిస్తామని,సోమశిల నుంచి ప్రాజెక్టుకు రావలసిన నీటి వాటాను రాళ్లపాడు ప్రాజెక్టు చేర్చేందుకు ఇద్దరం కలిసి కలిసి కృషి చేస్తామని తెలిపారు. కుడి కాలువ ద్వారా ప్రస్తుతం 60 నుండి 70 క్యూసెక్కుల నీరు వెళ్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు..మరమ్మతు పనులను పూర్తిచేసి కాలువకు నీటిని విడుదల చేయాలని కోరారు.

రేపు విపిఆర్‌చే మెగా జాబ్ మేళా..!
100 కంపెనీల ప్రతినిధులు0 హాజరు
10 వేల మందికి ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల సౌజన్యంతో వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండో మెగా జాబ్ మేళాకు రంగం సిద్ధమైంది. నెల్లూరులోని కనుపర్తిపాడులోని వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. జిల్లాలోని యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వేమిరెడ్డి దంపతులు కోరారు. ఇటీవల 3 నెలల క్రితం వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించగా.. దాదాపు 5 వేలమంది యువత పాల్గొన్నారు. వారిలో దాదాపు 1000 మంది నిరుద్యోగ యువకులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కించుకున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తామని ఇచ్చిన మాట ప్రకారం రెండో జాబ్‌మేళ నిర్వహిస్తున్నారు. మరింత మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందించే లక్ష్యంతో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు దాదాపు 100 కంపెనీల ప్రతినిధులు ఆహ్వానించారు. సుమారు 10 వేలమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వేమిరెడ్డి ప్రశాంతి తెలిపారు.జాబ్ మేళాకు భారీ పరిశ్రమలు హాజరుకానున్నాయి. ఉద్యోగం కోసం వచ్చే అభ్యర్థులు 10 కాపీలు, ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్ల జిరాక్సులు, ఆధార్ కార్డ్ (జిరాక్సులు, పాన్ కార్డ్ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తదితరాలు వెంట తీసుకురావాలని,మరిన్ని వివరాల కోసం 9063744225, 8121212873 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

రైతు ఆత్మహత్యకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు :గుడ్లూరు మండలం, చేవూరు గ్రామానికి చెందిన నక్క వినోద్ బాబు అనే యువ రైతు ఆత్మహత్యకు కారణమైన ప్రతి ఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్టు వస్తే తమ గ్రామంతో పాటు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని భావించిన వినోద్ బాబు తనకు ఉన్న మూడు ఎకరాల 50 సెంట్ల భూమిని పోర్టు కోసం అందించిన మూడు సంవత్సరాల నుండి పరిహారం గత ప్రభుత్వ హయాంలో లభించకపోవడం దారుణమని పేర్కొన్నారు.

మృతుని కుటుంబానికి ఎంఎల్‌ఎ, సబ్‌కలెక్టర్ పరామర్శ

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్:మండలంలోని చేవూరు గ్రామంలో నక్కల వినోద్ అనే రైతు ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వారిని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి 50 వేల రూపాయలు అందజేశారు. వినోద్ భార్యకు ఉద్యోగం ఇప్పిస్తానని, పిల్లలను ఇద్దరిని తానే చదివించే బాధ్యతను తీసుకుంటానని, అతని భూమికి రావలసిన రెండు ఎకరాల 23 సెంట్లకు డబ్బులను కలెక్టర్ తో మాట్లాడి ఇప్పిస్తానని చెప్పారు. ఇకపై ఇటువంటి ఆత్మహత్యలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటానని అధికారులు రైతుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇక సహించేది లేదని తెలిపారు. మిగిలిన 223 ఎకరాలు సమస్యను పరిష్కార దిశగా అధికారులతో మాట్లాడి వారికి కూడా డబ్బులు సకాలంలో వచ్చేవిధంగా చేస్తానని హామీ ఇచ్చారు వారితోపాటు యాదవ కార్పొరేషన్ సభ్యుడు జనిగర్ల నాగరాజు మాట్లాడుతూ స్పెషల్ సబ్ కలెక్టర్ పద్మావతి రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఏదైనా విషయం ఉంటే స్థానిక తహశీల్దార్ జి స్వర్ణ రైతులను కలిసి చర్చించుకుని ఒక నిర్ణయం ప్రకారం స్పెషల్ సబ్ కలెక్టర్ పద్మావతి ఒక నిర్ణయం తీసుకుని ఉంటే ఇంత పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఏదైనా సమస్య ఉంటే ఎంఎల్ఎ దృష్టికి తీసుకురావాలని కోరారు.

కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ సంఘటన స్థలానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారికి రావాల్సిన రెండు ఎకరాల 23 సెంట్లు భూమికి సంబంధించిన డబ్బులను అధికారులతో చర్చించి త్వరగా వచ్చే ఏర్పాటు చేస్తానని చెప్పారు. మిగిలిన 223 ఎకరాల భూములు గురించి రైతులతో చర్చించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపుతామని రైతులకు భరోసా ఇచ్చారు.

పరామర్శిస్తున్న సబ్ కలెక్టర్

రైతులను కూటమి ప్రభుత్వం విస్మరించింది..
కలెక్టరేట్ వద్ద రైతుల ధర్నా

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించిందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆపార్టీ నాయకులు, రైతులు కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. విఆర్‌సి సెంటర్ నుంచి రైతులు కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు నగర ఇన్‌ఛార్జి, ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు రైతులు ఎడ్లబండ్లపై చిల్డ్రన్స్ పార్కు నుంచి విఆర్‌సి వరకు ప్రదర్శన చేశారు. ఎడ్లబండిని నడుపుతూ ప్రభుత్వ తీరును ఎండగడుతూ చంద్రశేఖర్‌రెడ్డి ప్రదర్శనలో పాల్గొన్నారు. ధర్నాలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, రైతులను దగా చేస్తూ వారిని నిండా అధికార కూటమి ప్రభుత్వం ముంచిందన్నారు. అన్నదాత సుఖీభవ అంటూ చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇస్తానని రైతులను నమ్మించాడన్నారు. ఇప్పుడు అనేక జిల్లాలో ఖరీఫ్ పూర్తయిందని, నెల్లూరు జిల్లాలో నాట్లు వేస్తున్నారని అయినా ప్రభుత్వం పెట్టుబడి సాయం ఊసే ఎత్తలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత పంటల బీమా పథకాన్ని అటకెక్కించి రైతుల పంటకు రక్షణలేకుండా చేశారన్నారు. గతంలో తమ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందిస్తే నేటి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రూ.1500 కోట్లు నష్టపోయారన్నారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. లేదంటే ఉద్యమాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి మేరుగ మురళీధర్, మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూధన్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆనం విజయకుమార్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఆదినారాయణరెడ్డికి ఘన నివాళులు

ప్రజాశక్తి-కందుకూరు: మాజీ శాసనసభ్యులు, దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిది కీర్తిశేషులు మానుగుంట ఆదినారాయణ రెడ్డి 36 వర్ధంతి సందర్భంగా అనేక మంది అభిమానులు నివాళులను అర్పించడం జరిగింది. కందుకూరు మండలం మాచవరం గ్రామంలోని కీర్తిశేషులు మానుగుంట ఆదినారాయణ రెడ్డి విగ్రహం వద్ద శుక్రవారం జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పలువురు మానుగుంట అభిమానులు, వైసిపి ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా మాజీ మంత్రివర్యులు మానుగుంట మహీందర్ రెడ్డి గజమాల వేసి తన తండ్రికి నివాళు లర్పించారు.కార్యక్రమంలో మహీధర్ రెడ్డి సోదరుడు మానుగుంట ప్రభాకరరెడ్డి తోపాటు సీనియర్ న్యాయవాది ముప్పవరపు కిషోర్, పాశం కొండయ్య, రావులకొల్లు బ్రహ్మానందం, గేరా మనోహర్, షేక్ హమీద్, చనమాల కోటేశ్వరరావు, షేక్ రహీం, ద్రోణాదుల చైతన్య, మంచిరాజు మురళి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు

లలపజాశక్తి-కందుకూరు: కందుకూరు పొగాకు బోర్డు పరిధిలోని నందవనం రైతులకు పొగాకు పంట లో పాటించాల్సిన సస్య రక్షణ చర్యలు, రసాయన అవశేష నిర్మూలన, ఎన్.టి.ఆర్.ఎం నిర్మూలన శిక్షణ కార్యక్రమం శుక్ర వారం జరిగింది. ఈ కార్యక్రమం లో 27వ వేలం నిర్వహణాధికారి కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుతం పొగాకు పంటలో సిటీ ఆర్ ఐ అధికారులు సూచించిన పురుగు మందులను మాత్రమే అవసరమైన మోతాదులో పిచికారి చేయాలన్నారు. పురుగు మందుల అవశేషాలు, పొగాకేతర అన్యపదర్థలు లేని పొగాకుని పండించడం ద్వారా మంచి దిగుబడి తోపాటు మంచి ధరలు పొందొచ్చు అన్నారు.కార్యక్రమం లో పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

15న కోవూరు డివిజన్ యుఇఇయు మహాసభ

ప్రజాశక్తి- డెస్క్ :విద్యుత్ శాఖ డివిజన్ల సర్దుబాటులో భాగంగా నూతనంగా రూపొందిన కోవూరు డివిజన్‌కు సంబంధించి యుఇఇయు ప్రప్రథమ మహాసభ ఈ నెల 15వ తేదీన నిర్వహిస్తున్నట్లు అడహక్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభ పడుగు పాడు ప్రాంతంలోని పుచ్చ లపల్లి సుందరయ్య కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు యుఇఇయు ముఖ్యనాయకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు , డిస్కం సభ్యులు , యూనియన్ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సభ్యులు పట్టపు రామయ్య, ఎన్.సురేంద్ర, ఈ, కొండయ్య, కె.సుధాకర్, ఏ.నారాయణలు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఉద్యోగులు

విద్యుత్ రంగ సంస్థలను పరిరక్షించుకుందాం

ప్రజాశక్తి-నెల్లూరు:విద్యుత్ రంగ సంస్థల పరిరక్షణకు కార్మిక వర్గం ఐక్యపోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీలు పిలుపునిచ్చాయి. శుక్రవారం జాతీయ ప్రయివేటీకరణ వ్యతిరేక దినోత్సవం లో భాగంగా ఎస్ఇ కార్యాలయం వద్ద విద్యుత్ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టాయి. నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఇంజినీర్స్ కమిటీ పిలుపు మేరకు చేప1ట్టిన ఈ కార్యక్రమం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ,యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా చండీఘఢ్ రాష్ట్రంలో విద్యుత్ సంస్థను ప్రయివేటీకరించడం కోసం అనేకసార్లు ప్రయత్నం చేశారని, వాటిని అక్కడ కార్మిక వర్గం ఐక్యంగా తిప్పి కొట్టిందని ,క్రమేపీ రెగ్యులర్ ఎంప్లాయిస్ సంఖ్యను తగ్గించుకొంటూ వచ్చారన్నారు. అదును చూసి ప్రస్తుతం విద్యుత్తు రంగ సంస్థలను ప్రయివేటు వారికి అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని, ఆ ప్రయత్నాన్ని గుర్తించిన కాంట్రాక్టు వర్కర్లు, రెగ్యులర్ కార్మికులు ఐక్యంగా నిలబడి పోరాడుతున్నారన్నారు. అందులో భాగంగా అత్యంత రాత్రి వేళల్లో చలిలో కూడా కుటుంబ సభ్యులతో పాల్గొంటూ విద్యుత్ ప్రవేటీకరణ ఆపాలని అన్ని ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్నారన్నారు. యూపిలోని ఆగ్రా,వారణాసి డిస్కంలను కూడా ప్రయివేటుకు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని వీటిని ఆపే ప్రయత్నం చేయాలని లేనియెడల దేశంలోని అన్ని విద్యుత్ సంస్థలను ప్రైవేటు వారికి ఇచ్చే దానికి ఎంతో కాలం పట్టదన్నారు. ఈ నేపథ్యంలో సంస్థలోని కార్మిక, ఉద్యోగులందరూ ఎన్‌సిసిఒఈఈఈ పిలుపుమేరకు జిల్లాలో జరిగే నిరసన కార్యక్రమాలలో విద్యుత్ ఉద్యోగులు ,కార్మికులు పాల్గొనాలని యుఈఈయు రాష్ట్ర అధ్యక్షులు సూరిబాబు పిలుపు నిచ్చారు . యుఈసి డబ్ల్యూయు జి1ల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుమన్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని,2022 పీఆర్సి ఇవ్వాలని,2019 నుండి పనిచేస్తున్న కార్మికులకు పాత ఆపరేటర్స్ తో సమానంగా కొత్త ఆపరేటర్స్ కూడా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జెఎల్ఎం-జి2 లకు రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే అన్ని సదుపాయాలు అందచేయాలని వారికి ప్రమోషన్ లను రెగ్యులర్ ఉద్యోగుల ఇచ్చే ఏఎల్ఎం పోస్ట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుఇఇయు నగర అధ్యక్ష,కార్యదర్శులు నాగయ్య,హరి నారాయణ, జిల్లా నాయకులు ముజార్, జై శంకర్, జగన్, రాజు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు భాస్కర్, సందీప్, ప్రతాప్ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు

రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు:గుడ్లూరు మండలం, చేవూరు గ్రామానికి చెందిన నక్కల వినోద్ అనే రైతు ఆత్మహత్యకు పాల్పడటం శోచనీయమని, ఈ ఘటనతో ఆ కుటుంబం రోడ్డుపాలైందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని ఏపి రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. రైతు మరణానికి ఏపి రైతు సంఘం శ్రద్ధాంజలి ఘటిస్తూ శుక్రవారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేసింది. అనంతరం మీడియాతో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.శ్రీరాములు, జిల్లా కార్యదర్శి ఎం.వెంగయ్య, చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ రైతుకు చెందిన భూమిని 3 సంవత్సరాల క్రితం ప్రభుత్వం తీసుకొని నష్టపరిహారం అందజేయకుండా కాలయాపన చేసిందన్నారు. ఈ నేపథ్యంలో నక్కల వినోద్ తన కుటుంబ పోషణ నిమిత్తం అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ ఆర్థిక బాధల నుంచి బయట పడేందుకు తనకు ప్రభుత్వం అందజేయాల్సిన నష్టపరిహారం అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేసుకున్నా డన్నారు. అయినా స్పందన కనిపించక పోవడంతో తాను ఆత్మహత్యకు పాల్పడుత న్నానని, మృతుడు సెల్ఫీ వీడియో తీసుకొని సోషల్ మీడియాకు విడుదల చేశారన్నారు. ఈఘటన అత్యంత దుర్మార్గమైనదని, ప్రభుత్వం, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి రైతు బలికావడం విచారకరమన్నారు. రైతు మరణానికి కారణమైన ప్రభుత్వ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ చట్ట ప్రకారం ఆత్మహత్య చేసుకున్న రైతుకు నిబంధనల మేరకు ఏక్స్‌గ్రేషియా అందజేయాలని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చనిపోయిన ఈ రైతు కుటుంబానికి చెందిన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగావకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-ఉదయగిరి : పాఠశాలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య ప్రకారం చైల్డ్ ఇన్ఫో లో రోల్ నమోదు తప్పనిసరిగా ఉండాలని ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బిసి తెలుగు, బిసి ఉర్దూ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం స్వయం మదింపు పరీక్ష విద్యార్థుల సామర్థ్యాలను పరిసరాల విజ్ఞాన విషయంలో పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించి అభినందించారు. విద్యార్థులు పిక్టోరల్ డిక్షనరీలు, పాఠశాల గ్రంథాలయ పుస్తకాలు ప్రతిరోజు చదివే విధంగా చూడాలని ఉన్నత తరగతుల విద్యార్థులకు ఒక నెలలో జరిగిన బోధన అంశాలపై ఆ నెల చివరి రోజుల్లో క్విజ్ పోటీలు, సెమినార్స్ నిర్వహించాలని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని పరిశీలిస్తూ ఇదేవిధంగా ప్రతిరోజు రుచి శుచికరంగా మెనూ ప్రకారం భోజనం తయారు చేయాలని మధ్యాహ్నం భోజన నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.నాగయ్య, షేక్.సర్ఫర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హాస్టల్లో మురుగునీరు తొలగింపు

ప్రజాశక్తి-సంగం : ఎస్‌సి బాలికల వసతి గృహంలో నిల్వ ఉన్న వర్షపు నీరు, మురుగు నీటిని తొలగించేందుకు పంచాయతీ కార్యదర్శి నరసయ్య తొలగింపు చర్యలు చేపట్టారు. హాస్టల్ పక్కన నిలిచిపోయే ప్రాంతంలో సిమెంటు రోడ్డు అడ్డు ఉండటంతో యుద్ధ ప్రాతిపదికన రోడ్డుని పగులకొట్టి హాస్టల్లో నీటిని తొలగించారు. గురువారం సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ నిర్వహించి, హాస్టల్లో ఉన్న నిల్వ ఉన్న వర్షపు నీటిని పరిశీలించి తొలగించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. డిపిఒ, ఎంపిడిఒ ఆదేశాల మేరకు స్థానిక పంచాయతీ కార్యదర్శి నరసయ్య హాస్టల్లో ఉన్న నిల్వ ఉన్న నీటిని తొలగించారు. భవిష్యత్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

15న కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-కావలి : ఉమ్మడి నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15వ తేదిన స్థానిక మిని స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటల నుండి జూనియర్స్ కబడ్డీ బాలుర, బాలికల జట్ల ఎంపికలు జరుగుతాయని అసోసియేషన్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస్ కిరణ్, అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, సెక్రటరీ వి.శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ ఎల్.కృష్ణమూర్తి తెలిపారు. పాల్గొనే క్రీడాకారులు 2005 నాటికి జన్మించి ఉండాలన్నారు. 70 కేజీల, బరువు కలిగి, ఆధార్ కార్డు వెంట తీసుకురావాలన్నారు. ఎంపికైన జట్టు 30న రావులపాలెంలో జరుగనున్న రాష్ట్రస్థాయి జూనియర్స్ కబడ్డీ పోటీలలో పాల్గొంటవన్నని తెలిపారు. వివరాలకు ఫోన్ 9440503548, 9298950860 నెంబర్లను సంప్రదించాలన్నారు.

'ఆర్ఎస్ఆర్'లో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-బిట్రగుంట : కడనూతల గ్రామంలో ఉన్న రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎనర్జీ కన్జర్వేషన్ అనగా ఎనర్జీని పొదుపు చేయడం, కాపాడడం, రక్షించడం అంటే ఎనర్జీని ఆదా చేయడం మేరకు మాత్రమే వాడుకోవాలని తెలిపారు. విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్, వ్యాసరచన పోటీ నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన వారికి ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు కూడా అందజేశారు. కార్యక్రమంలో ఇఇఇ డిపార్ట్మెంట్ హెచ్.ఒ.డి. పి.వి. రామ్‌కుమార్‌తో పాటు అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై దుశ్చర్యలు ఆపాలి

ప్రజాశక్తి-కోవూరు : జనసేనలో ఉంటూ కూటమి ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించేలా కొందరు ఇంటి దొంగలు దృష్టి పెడుతున్నారని, అటువంటి వారిపై అధిష్టాన వర్గం ప్రత్యేక దృష్టి పెట్టాలని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి సిహెచ్ శ్రీనివాసులురెడ్డి కోరారు. కోవూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను రైతు కుటుంబం నుంచి వచ్చానని, తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి పది మందికి సహాయం చేయాలనే ఆయన ఉద్దేశ్యాన్ని ఆదరించి పార్టీలో చేరానని తెలిపారు. తన రాజకీయ ప్రస్థానం జనసేన పార్టీతోనే ప్రారంభమైందన్నారు. తమ పార్టీలో ఉన్న కొందరు తనకు ఇబ్బందులు చేయాలనే ఉద్దేశంతో తన ఫోటో ఆధార్ సెంటర్ టిడిపిలో సభ్యత్వాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ విషయాన్ని తమ పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ దృష్టికి పెట్టడం టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. పార్టీని భ్రష్టు పట్టించే వారిపై అధిష్టానవర్గం దృష్టి సారించి ఒక విచారణ చేయించి అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నేతలు అల్తాఫ్, తదితరులు ఉన్నారు.

'కాకర్ల'ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి-కలిగిరి : ఏపి టిడ్కో చైర్మన్, జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచనలతో పది నియోజకవర్గాల కూటమి ఎంఎల్ఎలు జనసేన పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సంప్రదించి నీటి సంఘాల ఎన్నికల విషయమై సమీక్షించేందుకు సూచించారు. అందులో భాగంగా ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌ను జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, బుషికేష్ యాదవ్ రుషి యాదవ్ మాట్లాడారు. ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకులు బోగినేని కాశీరావు, కొట్టె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో 8 మండలాల నాయకులు ఇన్‌ఛార్జుల వారితో కలిసి జనసేన తరపున వివరాలు అందజేశారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, రుషికేష్ యాదవ్, రత్తయ్య, రామయ్య, మండల జనసేన అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ, దిలీప్, శీను, సత్యనారాయణ, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి : ఫెంగల్ తుపాను వల్ల ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని దుత్తలూరు, వరికుంటపాడు ఉదయగిరి మండలాలలో పంట దెబ్బతిన్న రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి ఎడిఎ పి.చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయగిరి మండలంలోని ఇటీవల కురిసిన ఫెంగల్ తుపానుతో శనగపంట విత్తి మొలక దశలో దెబ్బతిని తిరిగి విత్తుకోవడానికి ప్రభుత్వం సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : ఇటీవల కురిసిన ఫెంగల్ తుపాను ప్రభావంతో ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని దుత్తలూరు, వరికుంటపాడు మండలాలలో శనగపంట విత్తనాలు మొలక దశలో దెబ్బతిని, తిరిగి విత్తుకోవడానికి 80శాతం సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీకి ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసినది ఇన్‌ఛార్జ్ ఎ.డి.ఎ ఉదయగిరి పి.చెన్నారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన శనగ పంటను పరిశీలించారు. ఆయనవెంట మండల వ్యవసాయాధికారి నిమ్మగాయల వెంకట సుబ్బయ్య, రైతులు, వ్యవసాయ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

వినోద్‌బాబు కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-కావలి : భూ సేకరణకు సంబంధించిన నష్ట పరిహారం ఇవ్వలేదని మనస్థాపంతో గుడ్లూరు మండలంలోని చేవూరు గ్రామానికి చెందిన నిరుపేద రైతు, బిసి కులానికి చెందిన నక్క వినోద్‌బాబు ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమైన విషయం అని, దానికి బాధ్యత వహించి అధికారులపై కఠినమైన చర్యలు తీసుకొని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిసి ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్, గౌరవాధ్యక్షులు ఉరిటి గోవిందు శుక్రవారం డిమాండ్ చేశారు. స్థానిక బిసి ఐక్యత భవన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అద్దంకి ప్రభాకర్ రావు, ఉరిటి గోవిందు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలపైన జరుగుతున్న దాడులను, అరాచకాలను పూర్తిగా ఖండి స్తున్నామని బిసిలకు అన్యాయం నష్టం చేసినవారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఘటనపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించి దానికి కారుకులైనవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసి ఐక్యత భవన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మెయింటెనెన్స్, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు కోసం శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎఇ ఎన్.లావణ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం పడుగుపాడు వేగూరు, కోవూరు 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్న 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ట్రాన్స్‌కో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పడుగుపాడు, గంగవరం, పోతిరెడ్డిపాలెం, వేగూరు, కోవూరు పంచాయతీల పరిధిలోని పీఆర్‌ఆర్ కాలనీ, కొత్తూరు. 11 కేవీ గీతాంజలి ఫీడర్ ప్రాంతాల్లో పైవేళల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలియజేశారు.

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

పలుచోట్ల రెవెన్యూ సదస్సులు

వినతినిస్తున్న టిడిపి యువనేత నాగేంద్ర

మర్రిపాడులో..

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-వరికుంటపాడు

గ్రామంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తూర్పుపాలెం, తొడుగుపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో 7 వినతులు వచ్చినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ విష్ణు, విఆర్ఒలు కొండా శ్రీను, ఆదినారాయణ, టిడిపి నాయకులు తెల్లగొర్ల వెంకటయ్య, నాగేంద్ర, వెంగళరావు, నాగేశ్వరరావు, నాగార్జున, రైతులున్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని అల్లంపాడు గ్రామ రెవెన్యూ పరిధిలోని మర్రిపాడు సచివాలయం ప్రాంగణంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ గ్రామసభను నిర్వహించారు. భూ సమస్యల పై 56 దరఖాస్తులు వచ్చాయని, కొత్తగా అసైన్డ్‌మెంట్ పట్టాలు, డీకేటి, సిజెఎఫ్ఎస్ భూములకు పట్టాలు మంజూరు చేయాలని వినతులు వచ్చాయన్నారు. అడంగల్ వన్‌బిలో పేర్లు, విస్తీర్ణం తప్పులున్నా, నూతన పాస్ పుస్తకాల కోసం ఖాతా నెంబర్ ఉండి పాసుపుస్తకాలు లేని వారి నుండి అర్జీలు స్వీకరించామన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన నిర్ణీత సమయంలో పరిష్కరించి కంప్యూటర్ అడంగల్‌లో చేర్పులు మార్పులు చేస్తామన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకోగా అప్పటికప్పుడే మంజూరు చేశామన్నారు. చిన్న, సన్నకారు రైతులకు సంబంధించిన పత్రాలను అందజేశారు. సన్నువారిపల్లి గ్రామానికి చెందిన రైతు ఐదేళ్ల నుండి కంప్యూటర్ అడంగల్, వన్‌బి రాలేదని తమ దృష్టికి తీసుకురాగా డిజిటల్‌కు పెండింగ్ ఉన్నందున సరిచేసి డిజిటల్‌కు ఇచ్చి గ్రామసభలోనే భూమి ధృవపత్రాలను అందజేశారు. టిడిపి మండల కన్వీనర్ ఆరికట్ల జనార్దన్ నాయుడు, ఖాదర్ పూర్ సర్పంచ్ కృష్ణారెడ్డి, సర్వేయర్ సుదర్శన్ రెడ్డి, టిడిపి నాయకులు కన్నెమరుకుల ప్రసాద్ టి.నరేష్, విఆర్ఒ రమణయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : భూ సమస్యల పరిష్కారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాసనసభ్యులు కాకర్ల సురేష్‌తోని సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీలో రెవెన్యూ సదస్సుకు మన్నేటి వెంకట రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు. గత ప్రభుత్వం రీసర్వేల పేరుతో పేదల భూములను దోచుకున్నారని విమర్శించారు. స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులో పాల్గొని భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కొండాయపాలెం పంచాయతీలో రీ సర్వే జరగలేదని సర్వేను త్వరలో మొదలుపెట్టి సీజేఎస్ఎఫ్, డికెటి సెటిల్‌మెంట్ భూములు అన్నదమ్ముల భూపంపకాలు ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్లు భూ వివాదాలు తదితర సమస్యలపై 4, 5 నెలలలో ఈ వివాదాలను పూర్తి చేస్తామన్నారు. రైతులకు ఏ వివాదాలు లేకుండా రెవెన్యూ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మి, తహశీల్దార్ ఎం.సుభద్ర, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర, విఆర్ఒ మాలకొండయ్య, నాయకులు మట్ల రామయ్య, లక్ష్మయ్య, గంగిరెడ్డి ఓబుల్ రెడ్డి, రైతులు, తదితరులున్నారు.

ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని బోయలచిరువెళ్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు సుధీర్ ప్రజల వద్ద నుండి 11 అర్జీలను స్వీకరించారు. వాటిలో రెండు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, తదితరులున్నారు.

కావలి డిపోలో ఆర్‌టిసి బస్సులు పెంచాలి

ప్రజాశక్తి-కావలి

కావలి ఆర్.టి.సి. డిపో నుండి ఆకారణంగా రద్దు చేసిన బస్సులు పెంచి ప్రయాణికులకు సౌకర్యం పెంచాలని ప్రయాణికులు సంబంధిత ఆర్.టి.సి. యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో కావలి డిపో నుండి రాయలసీమ జిల్లాలకు వెళ్ళుటకు కడప బస్సు, బెంగళూరుకు ఆరు బస్సులు ఉండేవి. ఇప్పుడు ఆ సర్వీసులన్నీ తీసేసి, బెంగళూరుకు రెండు బస్సులు మాత్రమే ఉండడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఒంగోలు రూటులో ఎక్స్‌ప్రెస్ సర్వీసులు లేవు. కేవలం సూపర్‌లగ్జరీ సర్వీసులు మాత్రమే ఉన్నందు వల్ల ఆర్డినరీ సర్వీసులో ప్రయాణం రెండు గంటలు పడుతున్నందు వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావలి నుండి విజయవాడకు బస్సు సర్వీసులు అస్సలు నడుపుట లేదు. దాని వల్ల కూడాప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కావున కావలి డిపో అధికారులు స్పందించి కావలి ఒంగోలు మార్గంలో ఎక్స్‌ప్రెస్ సర్వీసులు గతంలో ఉన్న విధంగా పునరుద్ధరించాల్సిన అవసరముంది. అలాగే కడప, అనంతపురం వెళ్లడానికి కూడా కొత్త సర్వీసులు, కావలి, చెన్నయ్ సర్వీసులు కూడా పునరుద్ధరించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుకుంటున్నారు.

మోడల్ టెస్ట్ పేపర్స్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

మోడల్ టెస్ట్ పేపర్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కొడవలూరు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఎపి యుటిఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రంలో పదో తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్స్‌ను మండల విద్యాశాఖ అధికారులు జి.వసంత కుమారి, ఎన్.అంకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఈ మోడల్ టెస్ట్ పేపర్స్‌ను విద్యార్థులకు అందించటం జరుగుతుందన్నారు. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు సహకారం విద్యార్థులకు అందించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.పుట్టయ్య, పి.తిరుపాలు, జిల్లా కార్యదర్శి షేక్.ఖాజావలీ, ఉపాధ్యక్షులు టి.వెంకటేశ్వర్లు, ఎ.కీర్తన, కోశాధికారి షేక్.గౌస్‌బాషా, కుటుంబ సంక్షేమం కార్యదర్శి షేక్.జమీర్ అహ్మద్, మహిళా కార్యదర్శి షేక్ నస్రత్ తస్లిమ్, ఎం.ప్రమీల, ఎం.మంజువాణి, సీనియర్ నాయకులు జి.నాగభూషణం, డి.ప్రభాకర్, పి.శ్రీనివాసులు, ఎస్.నాగం మల్లికార్జున, మాజీ గౌరవ అధ్యక్షులు షేక్ గౌస్ బాషా, జీవీఎస్.ప్రసాద్, పి.సుదర్శన్, హాజరైన యుటిఎఫ్ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రాజ్యసభ సభ్యులకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బీద మస్తానరావు, ఆర్.కృష్ణయ్య, సానా సతీష్‌లను టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ పి.చెంచలబాబుయాదవ్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం శాసనసభ ప్రాంగణంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనం గా సన్మానించి మాట్లాడారు. బిసి నాయకులైన బీద మస్తానరావును ఆర్.కృష్ణయ్యను తిరిగి రాజ్యసభకు పంపడం సతోషదాయకమన్నారు. యువకుడు పార్టీ కోసం గోదావరి జిల్లలో కష్టపడిన సానా సతీష్‌ను కూడా రాజ్యసభ ఎంపిలుగా పంపిన కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దుత్తలూరు మాజీ ఎంపిపి, జిల్లా యాదవ సాధికార సమితి కన్వీనర్ శ్రీకుర్తి రవీంద్రబాబు, దుత్తలూరు మండల తెలుగు యువత అధ్యక్షులు పాముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెలను కాపాడుకోవాలి

మాజీ డిఆర్‌డిఒ చైర్మన్ రక్షణ సలహాదారు గుండ్రా సతీష్ రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మట్లాడుతున్న గుండ్రా సతీష్‌రెడ్డి

పట్టణాలకు వెళ్లి పల్లె ప్రాంతాలను మర్చి పోకుండా, పల్లెలను కాపాడుకోవడం అందరీ బాధ్యత అని మాజీ డిఆర్‌డిఒ చైర్మన్ రక్షణ సలహాదారు గుండ్రా సతీష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని అలాంటి అన్నదానం చేస్తున్న కంచి పరమేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు గుండ్రా సతీష్ రెడ్డి అన్నారు. కంచి పరమేశ్వర్‌రెడ్డి సొంతూరు వదిలి వ్యాపార నిమిత్తం పట్టణానికి వెళ్లి కష్టపడి సంపాదించి సొంత గ్రామానికి చుట్టుపక్కల ప్రాంతానికి సేవ చేయాలనే గొప్ప విషయంగా భావిస్తున్నారన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలను మరిచిపోకుండా గ్రామాలను అభివృద్ధి చేసుకోవడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కంప్లైంట్ బుక్‌ను ఆవిష్కరించారు. జిల్లా వైద్యశాలలో అనేక ప్రాంతాల నుండి అదేవిధంగా కడప, ప్రకాశం జిల్లాల నుండి అనేకమంది వైద్య సేవలు కోసం ఇక్కడికి వచ్చి వైద్యసేవలు అందుకుంటారని తెలిపారు. అలాంటి వారికి కంచి పరమేశ్వర్ రెడ్డి భోజనం ఏర్పాటు నిర్విరామంగా జరుగుతుందన్నారు. అలాంటి సహృదయం కలిగిన వ్యక్తి కంచి పరమేశ్వర్ రెడ్డిని పలువురు కొనియాడారు. అనంతరం గుండ్రా సతీష్ రెడ్డి పలువురు సన్మానించారు. కార్యక్రమంలో సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి, డాక్టర్ సుధాకర్ రెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ పెంచలయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఒ ఖాదర్‌వలీ, కుడుముల సుధాకర్ రెడ్డి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, గుండాల బుజ్జిరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, శైలజ రెడ్డి, కొప్పోల రమాదేవి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ప్రతి గ్రామంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించాలంటే పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తగినంత పాత్ర పోషించాలని ఎంపిడిఒ శ్రీహరి సూచించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం సుస్థిరాభివృద్ధి లక్ష్యాల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక మండలంలోని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఆయా పంచాయితీల సర్పంచులతోపాటు కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ అభివృద్ధి జరిగే విధంగా చూడాలన్నారు. ముఖ్య అతిథులుగా ఎ.ప్రసాద్, ఒబి సర్వేయర్ ఎన్ఐఆర్‌డి హైదరాబాద్, రవిశంకర్ కెనరా బ్యాంక్ నెల్లూరు, డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ మేనేజర్ ఎ వై శివ పాల్గొని పంచాయతీల సిబ్బందికి, సచివాలయాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచులున్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీహరి

ప్రజాశక్తి కోవూరు : గ్రామాల సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణా తరగతులను గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పూర్తిగా అవగాహన చేసుకుని వాటిని అమలు చేసేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎపిఎస్ఐఆర్‌డి పిఆర్ రాష్ట్ర పరిశీలకులు ఎ.రమేష్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై గ్రామ సర్పంచ్లకు, మండలస్థాయి అధికారులకు, గ్రామ సచివాలయ ఉద్యోగులకు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా గ్రామ సభలు నిర్వహించి గ్రామాల్లో ప్రజలకు ప్రధానంగా అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ పంచాయతీలోని ప్రజల అవసరాలను తెలుసుకుని వారి అవసరాలను తీర్చేందుకు చేయాల్సిన పనులను గుర్తించి ఒక చోట రాసుకోవడమే ఈ ప్రణాళిక అన్నారు. అనంతరం వీడియో ద్వారా శిక్షణలో పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాసులు, శిక్షకులు ప్రసాద్, యస్థాని, తదితరులు ఉన్నారు.

నేడు సాగునీటి ఎన్నికలు

ఎఎస్‌పేటలో...

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని సాగునీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు శనివారం నిర్వహిస్తున్నామని ఇరిగేషన్ ఎఇ యాసిన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఎస్‌పేట మండలం లోని 100 ఎకరాల పైబడి ఆయకట్టు ఉన్న గ్రామాలైన తెల్లపాడు, గుంపర్లపాడు, సిబివరం, చిన్న అబ్బీపురం, జమ్మవరం, శ్రీకొలను, కుప్పురుపాడు, పొనుగోడు, రాజవోలు, పందిపాడు, గుడిపాడు, చిరమన, చిన్నబ్బీపురం పెద్దబ్బీపురం ట్యాంక్, అనుమసముద్రం, మొత్తం 14 నీటి సంఘాలకు ఉదయం 8 గంటలకు ఎన్నిక జరుగుతుందని, మండలంలో మొత్తం 2,861 ఓటర్లు ఉన్నాయ న్నారు. అందులో పురుషులు 2077, స్త్రీలు 784 ఉన్నారన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల పరిధిలో శనివారం జరగబోయే సాగునీటి ఎన్నికలకు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో పోటీ చేసే అభ్యర్థులు భూమిశిస్తు చెల్లించి నోడ్యూస్ సర్టిఫికెట్ తీసుకునే పనిలో నిమగ్నమయ్యారు. దాంతో కార్యాలయంలో అధికారులు బిజీబిజీగా ఉన్నారు. 11 చెరువులు తొమ్మిది డిస్ట్రిబ్యూటర్లకు ఎలక్షన్ జరగనుంది.

స్కూటర్ అదుపుతప్పి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కోవూరు : స్కూటర్ అదుపుతప్పి కిందపడి మృతి చెందిన సంఘటన కోవూరు మండల రామన్నపాలెం గేటు సమీపంలో శుక్రవారం సాయంత్రం సంఘటన చోటు చేసుకుంది. వివరాల మేరకు.. మృతుడు పుల్లా కృష్ణకిషోర్ నెల్లూరుకు ఇంట్లో సరుకులు వెళ్లి తిరిగి వస్తుండగా స్కూటర్ అదుపుతప్పి కింద పడిపోయాడు. తలకి బలమైన గాయం కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ సంఘటన స్థలం చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సభ్యత్వ నమోదులో టాప్

ప్రజాశక్తి-వరికుంటపాడు : తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టిడిపి సభ్యత్వ నమోదులో ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడు మండలం 11వేలకు పైగా సభ్యత్వాలు చేసి నియోజక వర్గంలో మొదటి స్థానంలో ఉందని మండల టిడిపి కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు మండల టిడిపి శ్రేణులను ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఎ కాకర్ల సురేష్ అభినందించారు. మధుసూదన్ రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై, పార్టీ నాయకత్వంపై ప్రజలకు పూర్తిస్థాయిలో విశ్వాసమున్నందున టిడిపి సభ్యత్వాలు వేగంగా జరుగుతుందన్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియలో చురుకుగా కృషి చేస్తున్న మండల నాయకులను, కార్యకర్తలను ఆయన అభినందించారు.

బెల్ట్ షాపులపై దాడులు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని జి.కొండారెడ్డి పల్లిలో బెల్ట్ దుకాణంపై జిల్లా అసిస్టెంట్ కమిషనర్ టి.దయాసాగర్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించామని ఈ దాడులలో కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పిల్లి.మాలకొండయ్య అనే వ్యక్తి బెల్టు షాపు నిర్వహిస్తుండగా అతను వద్దనుండి 89 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT :: HYDERABAD TELANGANA

O.S.NO. **3103** OF **2022**

Between :
M/s. APL Health Care Limited
... Plaintiff
AND
K. Vinay Kumar & Others
... Defendants

To,
1) K. Vinay Kumar S/o. K. Radha Krishna
Aged about 30 years, Occ.: Employee
Peyyalapalem, Gandavaram, Kodavalur,
P&R, Nellore District, A.P. 524316.

... Defendant No.1

Whereas the plaintiff Company filed the above suit against you for recovery of damages / money. The above suit is posted to **30-12-2024** for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with your defense if any at **10:30** a.m. on the above said date before the Hon'ble Court, failling which the suit will be heard and determined exparte.

(By Order of the Hon'ble Court)

R. Chakradhar
V. Vimalanand
Advocates
6-1-395/1, IInd Floor, Padamrao Nagar, Secunderabad.

CHANGE OF NAME

I, LINGAREDDYGARI C REDDEIAH (Old Name) son of LINGAREDDYGARI LINGA REDDY residing at ALIDENA Village, Veerapunayunipalli Mandal, CUDDAPH Dist. A.P. hereby declare that I have changed my name as

LINGAREDDYGARI CHINNA REDDAIAH
(New Name)
hereafter call all purpose in future.

In the Court of the Additioinal Junior Civil Judge, Nellore

I.A.No. 291 / 2024

O.S.No. 158 / 2023

Nalagala Indrasena - Petitioner/Plaintiff
Vs
Muchharala Ratna Kumari
- Respondent / Defendant

Notice to Respondent / Defendant

Muchharla Ratna Kumari,
W/o **Subba Rao,** D.No.7/65, BJP Colony, Buja Buja Nellore, SPSR Nellore District.

పై నెంబరు కేసులో పిటిషనరు / వాది మీ మీద పై వారి కోర్టులో O.S.No. 158 / 2023 రెస్టోర్ చేయమని I.A.No. 291 / 2024 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే31-12-2024దిన** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.వెంకయ్య,
పిటిషనరు / వాది తరపు న్యాయవాది
నెల్లూరు.

यूनियन बैंक ऑफ इंडिया / Union Bank of India — A Government of India Undertaking

గవర్నర్‌పేట బ్రాంచి
డి.నెం.27-18-85, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002. ఫోన్: 9324801451.

డిమాండ్ నోటీసు
NOTICE UNDER SECTION 13(2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

ఋణగ్రహీత(లు) /కో అప్లికెంట్(లు) / హామీదారు(లు): 1. శ్రీమతి ఆకునూరి శివ భోగమణి, భర్త: లేట్ ఎ నాగేశ్వరరావు, డి.నెం: 40-20-15, పకీరుగూడెం, ప్రగతి నగర్, విజయవాడ-520010, కృష్ణాజిల్లా. 2. శ్రీమతి ఏ శివ నాగ మౌనిక, భర్త: దుర్గంపాటి వెంకటేశ్వర్లు, డి.నెం: 67-1-29, రాజరాజేశ్వరి ఆలయం ఎదురుగా, దర్శిపేట, పటమట, విజయవాడ, కృష్ణాజిల్లా. 3. శ్రీ దుర్గంపాటి వెంకటేశ్వర్లు, తండ్రి: ఆదినారాయణ (లేట్), డి.నెం: 26-12-1811, సంగమిత్ర స్కూల్ దగ్గర, బి.వి నగర్, నెల్లూరు.

నేచర్ ఆఫ్ లిమిట్	ఋణగ్రహీత / హామీదారు పేర్లు	మంజూరు మొత్తం	బకాయి మొత్తం (రూ.)
హౌసింగ్ లోన్ 014530100040980	1. శ్రీమతి ఆకునూరి శివ భోగమణి. 2. శ్రీమతి ఏ శివ నాగ మూనిక 3. శ్రీ దుర్గంపాటి వెంకటేశ్వర్లు	రూ. 32,00,000/-	రూ. 38,64,740.35

ప్రాథమిక హామీ: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లాలో టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా తనఖా సృష్టికి సెక్యూరిటీగా అందించే స్థిరాస్తి యొక్క పూర్తి వివరణ, కృష్ణాజిల్లా, నున్న సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామం, ఆర్.యస్.నెం.571, 758/1ఏ1, డి.నెం.15-68లో మొత్తం 4458.88 చ.గ.ల ఖాళీ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిశ్చితపు వాటా 45.5 చ.గ.లు ఈ దిగువ హద్దులలో **తూర్పు:** మహేశ్వరి టవర్స్ ఆస్తి, **దక్షిణం:** శిరిగి వెంకటేశ్వరరావు గారి ఆస్తి, **పడమర:** పంచాయతీ బజారు, **ఉత్తరం:** ఇతరుల ఆస్తి. షెడ్యూల్-బి: పై షెడ్యూల్-ఏ ఆస్తిలో శ్రీ సాయి బాలాజీ ఎన్‌క్లేవ్‌లో కామన్ ఏరియాతో కలిసి ఉన్న ప్లింత్ ఏరియా 1070 చ.అ.లు, పార్కింగ్ ఏరియా 100 చ.అ.లతో గల 3వ అంతస్తులో గల ఫ్లాట్ నెం.406 ఈ దిగువ హద్దులలో **తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** కామన్ కారిడార్, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము.

అమ్మా/ అయ్యా,
విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి-నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు హౌసింగ్ లోన్ అకౌంట్స్ క్రింద మా **గవర్నర్‌పేట బ్రాంచి (01451)** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను **ది.22-11-2024**న నిరర్థక ఆస్తిగా (NPA) వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికి, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్ 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పంద రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి **తేది.22-11-2024** నుండి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము /డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 04-12-2024 **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**